# పంచక్రోశీ కాశీ ప్రదక్షిణ యాత్ర
## మాహాత్మ్యము


సంకలనము

**మల్లాది శ్రీహరి శాస్త్రి**

భాషా ప్రవీణ, ఎమ్.ఏ.



ప్రచురణకర్త

శ్రీ వేమూరి వేంకట సుందర శాస్త్రి

మేనేజింగ్ ట్రస్టీ

శ్రీ రామ తారక ఆంధ్రా ఆశ్రమం

B. 14/92, మానసరోవరం

వారాణసి 221 001

**పంచక్రోశీ కాశీ ప్రదక్షిణ యాత్ర – మాహాత్మ్యము**

**Panchakroshi Kashi Pradakshina Yatra – Mahatmyam**

Compiled by
*Sri Malladi Srihari Sastry*
*Guntur. Cell – 09490668490*

Published by
*Sri V.V. Sundara Sastry*
*Managing Trustee*
*Sri Rama Taraka Andhra Ashramam*
*B. 14/92, Manasarovar*
*Varanasi – 221 001*

Copyrights : Publishers

First Edition : August 2017 (Hevalambi Samvatsara Sravanamasam)

Price : Dedication and Devotion
వెల : శ్రద్ధ భక్తి

Composed by :
*D. Venu Gopal*

Cover design and Printed by :
*Narayana Press*
*Gauriganj, Sonarpura*
*Varanasi 221001*

# ముందు మాట

కాశీ యాత్ర వలన సర్వపాపములు నాశనమగును. కాశీ లో చేసిన పాపములు తొలగుటకు ప్రాయశ్చిత్తము కాశీ పంచక్రోశయాత్రయే తప్ప అన్య దేవతా క్షేత్ర దర్శనమువలన సాధ్యము కాదు. స్వయముగా శివుడే తాను ప్రతి సంవత్సరము రెండు మార్లు పంచక్రోశ యాత్రను చేయుదునని చెప్పినాడు.

ఆశ్రమమునకు వచ్చు యాత్రికులు ఈ యాత్ర గురించి తెలుసుకొనవలెనని కుతూహలము చూపుచూ మమ్ములను వివరములు తెపుపవలసినదిగా కోరుతుంటారు. తెలుగులో పంచక్రోశ యాత్ర గురించి సరయిన సమాచారము తెలుపు పుస్తకము ఉండిన బాగుండునని తలంపు కలగినది.

బ్రహ్మశ్రీ మల్లాది శ్రీహరి శాస్త్రిగారు కాశీ నివాసము చేయుచూ ఆశ్రమములో పురాణ ప్రవచనము ద్వారా యాత్రికులను, కాశీవాసులను తరింపచేయుచున్నారు. ఇంతకు ముందు వారు మా "శ్రీ కాశీ కుసుమ కదంబము" మలి ముద్రణకు ఎంతయో సహాకరించినారు. వారిని ఈ విషయమై అడుగగా మా ప్రయత్నమును అభినందించి, ఈ పుస్తకమును సంకలనము చేసినారు.

ఈ పుస్తకములో యాత్రకు సంబంధించిన పటములు (మ్యాప్ లు) ఉన్నచో యాత్రికులకు మరింత ఉపయుక్తముగా ఉండునని తలచి పటముల కొరకు వెతకగా డయానా ఎల్. ఎక్ వ్రాసిన వారణాసి -- సిటీ ఆఫ్ లైట్ అనే పుస్తకములోని పటములు ఉపయుక్తముగా ఉండునని వాటిని ఈ పుస్తకములో చేర్చినాము. అవి చదువరులకు పుస్తకమును అర్థము చేసుకొనుటలో ఉపకరించునని తలుస్తున్నాము.

మా చిరకాల మిత్రులు శ్రీ దువ్వూరి వేణు గోపాల్ మాచే ప్రచురింపబడిన ఇతర పుస్తకములవలె ఈ పుస్తకమును కూడా సుందరముగా డి.టి.పి. చేసి ఇచ్చినారు.

మా ఇతర పుస్తకములను ఆదరించినట్లే ఈ పుస్తకమును కూడా యాత్రికులు ఆదరించెదరని తలంచుచున్నాము.

ఇట్లు
బుధజన విధేయులు
వేమూరి వేంకట సుందర శాస్త్రి
వేమూరి వేంకట విశ్వనాథ్
వేమూరి వేంకట సీతారామ్

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | కాశీ, వారాణసీ, అవిముక్త, అంతర్గృహ పరిమాణములు | 1 |
| 2 | కాశీ కృత పాప విముక్తి | 2 |
| 3 | పంచ క్రోశీ ప్రదక్షిణ యాత్రా మాహాత్మ్యము | 3 |
| 4 | పంచక్రోశీ యాత్రను ఎప్పుడు చేయాలి? | 6 |
| 5 | క్షేత్ర సన్యాసుల కర్తవ్యము | 7 |
| 6 | పంచక్రోశీ యాత్ర యందు వాహన నియమములు | 7 |
| 7 | యాత్ర యందు వాస విచారము | 10 |
| 8 | యాత్రా నియమములు | 11 |
| 9 | యాత్రకు అవసరమగు వస్తువులు | 13 |
| 10 | యాత్రా విధి విధానము | 14 |
| 11 | ఆజ్ఞా శ్లోకము | 14 |
| 12 | 5 రాత్రుల పంచక్రోశీయాత్ర | 15 |
| 13 | నిత్య యాత్ర | 31 |
| 14 | విశ్వనాథుని అంతర్గృహయాత్ర | 33 |
| 15 | కాశీవాసులు పాటించవలసిన నియమములు | 38 |

## ఆధార గ్రంథములు


కాశీ ఖండము (కా.ఖం.)
కాశీ రహస్యం (కా.ర.)
కూర్మ పురాణము (కూ.పు.)
బ్రహ్మ వైవర్త పురాణము (బ్ర.వై.పు.)
మత్స్య పురాణము (మ.పు.)
విష్ణు పురాణము (వి.పు.)
నారద పురాణము (నా.పు.)
సనత్కుమార సంహిత (స.సం.)
పంచక్రోశాత్మక జ్యోతిర్లింగ కాశీ మహాత్మ్యము
Diana L. Eck. *Varanasi – The city of light*, Penguin Books India, New Delhi (1983).

**శ్లో॥ విశ్వేశం మాధవం ఢుంఢిం దండపాణించ భైరవమ్**
**వన్దే కాశీం గుహం గంగాం భవానీం మణికర్ణికామ్ ॥**

**శ్లో॥ పంచక్రోశాత్మకాయ మహాలింగాయ**
**జ్యోతిర్లింగ స్వరూపాయ కాశీవిశ్వేశ్వరాయ**
**శ్రీ శివాయ నమః**

## కాశీ పరిమాణము

కాశీ యందు కాలభైరవ సమీపమునందు మధ్యమేశ్వర లింగము కలదు. ఆ మధ్యమేశ్వరుని కేంద్రముగా జేసి అక్కడినుండి పడమటి దిశయందుగల దేహలీ వినాయకునివరకు సూత్రమును పట్టి, దానిని అర్ధవ్యాసముగ జేసి, మండలాకారముగ చుట్టినచో, ఆ పరిధిలోపలగల క్షేత్రమును "పంచక్రోశాత్మక కాశి" యని పురాణములు ప్రవచించినవి. ఇచ్చట ముక్తి ప్రతిష్ఠితమైయుండును. ఈ పరమ క్షేత్రము విశేష ఫలసాధనమైనది.

## వారణాసీ పరిమాణము

తూర్పు దిక్కున "గంగానది" మధ్యభాగము, దక్షిణమున "అసీ" నది, పడమటి దిశయందు "పాశపాణి వినాయకుడు", ఉత్తరమున "వరణానది" అవధిగా కల్గి, ఆ మధ్యనున్న క్షేత్రము "వారాణసి". ఇది దివ్యమును విశేష ఫలసాధనమునైనది.

## అవిముక్త పరిమాణము

విశ్వేశ్వర లింగమునుండి నాల్గు దిక్కులందు రెండువందల ధనుస్సుల పరిధిలోపల నున్న ప్రదేశము "అవిముక్తము". ఈ క్షేత్రమునందు ముక్తి

అవశ్యము లభించును. ఏ మాత్రము సందేహము లేదు.

## అంతర్గృహ పరిమాణము

తూర్పున "మణికర్ణికేశ్వరుడు", దక్షిణమున "బ్రహ్మేశ్వరుడు", పడమటి దిశ యందు "గోకర్ణేశ్వరుడు", ఉత్తరమున "భారభూతేశ్వరుడు" సరిహద్దులుగాగల క్షేత్రము "విశ్వనాథుని గృహము". ఈ క్షేత్రమునే "అంతర్గృహము" అందురు.

కాశి కంటె వారణాసి, వారణాసి కంటె అవిముక్తము, అవిముక్తము కంటె అంతర్గృహము పరిమాణములో చిన్నవి. అనగా కాశీపరిధి లోపల వారాణసి, వారాణసి పరిధిలోపల అవిముక్తము, అవిముక్తము పరిధిలోపల అంతర్గృహము నున్నవని గ్రహించవలెను.

## కాశీకృత పాపముల నుండి ముక్తి

ఓ కాశీనాథ! కాశీయందు చేసిన పాపముల విముక్తికి సులభోపాయ మేమి? యని పార్వతి ప్రార్థించగా విశ్వనాథుడిట్లు పల్కెను.

శ్లో॥ **అన్యక్షేత్రే కృతం పాపం పుణ్యక్షేత్రే వినశ్యతి**
**పుణ్యక్షేత్రే కృతం పాపం గంగా తీరే వినశ్యతి ॥**

శ్లో॥ **గంగా తీరే కృతం పాపం కాశీం ప్రాప్య వినశ్యతి**
**కాశ్యాంతు యత్కృతం పాపం వారాణస్యాం వినశ్యతి ॥**

శ్లో॥ **వారాణస్యాం కృతం పాపమవిముక్తే వినశ్యతి**
**అవిముక్తే కృతం పాపం అంతర్గేహే వినశ్యతి ॥**

శ్లో॥ **అంతర్గేహే కృతం పాపం వజ్రలేపో భవిష్యతి**
**వజ్రలేపచ్ఛిదం హ్యేతత్ పంచక్రోశ ప్రదక్షిణమ్॥**

శ్లో॥ **తస్మాత్ సర్వప్రయత్నేన కుర్యాత్ క్షేత్ర ప్రదక్షిణమ్**

మనుష్యుడు అన్యక్షేత్రములందు చేసిన పాపములు పుణ్య క్షేత్రములందు నశించును. పుణ్యక్షేత్రములందు చేసిన పాపములు గంగాతీరమున నశించును. గంగాతీరమునందు చేసిన పాపములు కాశీయందు ప్రవేశించిన తోడనే నశించును. కాశీయందు చేసిన పాపములు వారాణసియందు నశించును. వారాణసియందు చేసిన పాపములు అవిముక్తమునందు నశించును. అవిముక్తమునందు చేసిన పాపములు అంతర్గృహమునందు నశించును. అంతర్గృహమునందు చేసిన పాపములు వజ్రలేపము వంటివి. అనగా పాపకర్తను విడిచి వెళ్లవని భావము. ఆ వజ్రలేపము వంటి పాపము పంచక్రోశాత్మక జ్యోతిర్లింగ స్వరూపమగు కాశీ ప్రదక్షిణ యాత్ర వలన మాత్రమే తొలగును. కావున కాశీ వాసులు సర్వవిధముల ప్రయత్నించి, పంచక్రోశీ కాశీ ప్రదక్షిణ యాత్రను అవశ్యమాచరింప వలెను. (బ్ర.వై.పు.)

## పంచక్రోశీ కాశీ ప్రదక్షిణ యాత్రా మాహాత్మ్యము

**శ్లో॥ కాశ్యాం తిష్ఠతి యోనిత్యం స్నాతి భాగీరథీ జలే**
**కుర్యాత్ సాంవత్సరీ యాత్రాం పంచక్రోశస్య సుందరి ॥**

**శ్లో॥ వారాణసీం సమాసాద్య ప్రమాదాద్యో బహిర్గతః**
**స దైవాత్పునరాగత్య ప్రదక్షిణేన శుద్ధ్యతి ॥** (బ్ర.వై.పు.)

ఓ పార్వతీ! కాశీయందు నివసించుచు నిత్యము గంగా స్నానమును చేయువారు కూడ సంవత్సరమునకొకసారి పంచక్రోశ యాత్రను చేయవలెను. ఎందువలననంటే కాశీవాసి ప్రమాదవశమున గాని, ఏదో కారణముచేత గాని కాశీని విడిచి బయటికి వెళ్లును. తిరిగి కాశీ ప్రవేశించినంతనే పంచక్రోశ ప్రదక్షిణ వలన శుద్ధుడగును.

ఒకనాడు జైగీషవ్యముని "ఓ కుమారస్వామీ! కాశీయందు ప్రమాదమువలన చేసిన చిన్న పెద్ద పాపముల నుండి విముక్తిని కల్గించు

సులభోపాయమును తెలుపుము" అని అడుగగా కుమారస్వామి యిట్లు పల్కెను –

**శ్లో॥ ప్రాయశ్చిత్తవిహీనానాం, న శాన్తిః కుత్రచిద్భవేత్**
**కింపునః కాశికామధ్యే పాపం కృత్వా సుఖం లభేత్॥**

ప్రాయశ్చిత్తములు చేయనివారికి పాపములు శాంతించవు. ముక్తి క్షేత్రమగు కాశియందు పాపములను చేసినవారు ప్రాయశ్చిత్తము సేయక ఎట్టి పరిస్థితులందును సుఖమును పొందరు.

**శ్లో॥ బ్రహ్మహత్యాది పాపానాం ప్రాయశ్చిత్తం హి కాశికా**
**కాశికాయాం కృతే పాపే ప్రాయశ్చిత్తం నవిద్యతే ॥**

బ్రహ్మహత్యాది పాపములకు ప్రాయశ్చిత్తము కాసీ నివాసము. కాశీ కృత పాపములకు ప్రాయశ్చిత్తము లేదు.

**శ్లో॥ ప్రాయశ్చిత్త విహీనానాం యాతనాస్తి సుదారుణా**
**జ్ఞాన స్వరూపా కాశీయం, పంచక్రోశే పరిస్థితా ॥**

**శ్లో॥ తస్యాః ప్రదక్షిణం కృత్వా సర్వపాపైః ప్రముచ్యతే**

ప్రాయశ్చిత్తమును చేయనివారు రుద్ర పిశాచ రూపమై సుదారుణమగు భైరవ యాతనలను అనుభవించుదురు. కాని జ్ఞాన స్వరూపయగు కాశీ ప్రదక్షిణము గావించిన వారు సర్వపాపములనుండి విముక్తులగుదురు.

**శ్లో॥ మమ బ్రహ్మమయం లింగం ఆపాతాలాత్ సముపస్థితమ్**
**శివలోకోపరిగతమ్ అత్యతిష్ఠద్దశాంగులమ్ ॥**

పాతాళ లోకమునుండి బయటికి వచ్చిన బ్రహ్మమయ మగు విశ్వేశ్వరలింగము శివలోకముపైన పది అంగుళముల వరకు వ్యాపించియున్నది. ఈ పంచక్రోశ పరిమాణముగల కాశియందు సర్వత్రవ్యాప్తమైయున్నది.

**శ్లో॥ ఆజన్మ సంచితైః పాపైః ముచ్యతే తత్ప్రదక్షిణాత్**

**క్షేత్రే కృతానాం పాపానాం ప్రాయశ్చిత్తం న చేతరం ॥**

ఒక్క పంచక్రోశీ కాశీ ప్రదక్షిణమువలన జన్మ ప్రభృతి కావించిన పాపములనుండి విముక్తిని పొందుదురు. కాశీ కృత పాపములకు దీనికంటె భిన్నమగు ప్రాయశ్చిత్తము లేదు.

**శ్లో॥ దక్షిణే చోత్తరేచైవ హ్యాయనే సర్వదా మయా**

**క్రియతే క్షేత్రదాక్షిణ్యం భైరవస్య భయాదపి ॥** (స. సం.)

ఓ పార్వతీ! నేను (శివుడు) భైరవ భయముచే దక్షిణ ఉత్తరాయణములందు సంవత్సరమున రెండు సార్లు పంచక్రోశీ ప్రదక్షిణ యాత్రను చేయుదును.

**శ్లో॥ ప్రదక్షిణ ద్వయం కృత్వా దశజన్మ కృతాదఘాత్**

**ముక్తో భవతి పాపాత్మా సద్యో మోక్ష మవాప్నుయాత్ ॥**

రెండు ప్రదక్షిణలు చేయుట వలన దశ జన్మ కృతపాపముల నుండి విముక్తులై వెంటనే ముక్తులగుదురు.

**శ్లో॥ ప్రదక్షిణ త్రయం కృత్వా పాపం జన్మశతార్జితమ్**

**విలయం ప్రాపయతి నో నాత్రకార్యా విచారణా ॥**

ప్రదక్షిణ త్రయమొనర్చుటవలన శతజన్మ కృత పాపములనుండి విముక్తులగుదురు. ఏ మాత్రము సందేహము లేదు.

**శ్లో॥ యావజ్జీవం వసేత్ కాశ్యాం ప్రత్యబ్దం సుప్రదక్షిణమ్**

**కుర్యా దేవ నిరాలస్యా ఆనంద సదనస్య హి ॥**

యావజ్జీవము కాశీయందు నివసించవలెను. ప్రతి సంవత్సరము అలసత్వమును వీడి ఆనందవనమగు కాశీకి ప్రదక్షిణమును చేయవలెను.

**శ్లో॥ ప్రత్యబ్దం యే ప్రకుర్వంతి పంచక్రోశ ప్రదక్షిణామ్**

**జీవన్ముక్తాస్తు తే జ్ఞేయాః నిష్పాపాః కాశి వాసినః ॥**

ప్రతి సంవత్సరము పంచక్రోశీ ప్రదక్షిణ గావించు కాశీ వాసులు జీవన్ముక్తులు, పాప రహితులు.

**శ్లో॥ కాశీ ప్రదక్షిణా యేన కృతా త్రైలోక్య పావనీ**

**సప్తద్వీపా సాబ్ధి శైలా భూః పరిక్రామితాఽమునా ॥**

ఓ పార్వతీ! త్రైలోక్య పావనియగు కాశీ ప్రదక్షిణను చేసిన వారు సప్తద్వీపములు, సప్త సముద్రములు, పర్వతములతో కూడిన భూమిని ప్రదక్షిణించిన వారితో సమానులు. వారు సర్వపాపవిముక్తులై జన్మరహితులై శివసాయుజ్యమును పొందుదురు. (నా.పు.)

## పంచక్రోశీయాత్ర ఎప్పుడు చేయాలి?

**మహాదేవ ఉవాచ**

**శ్లో॥ అశ్విన్యాదిషు మాసేషు త్రిషు పార్వతి సర్వదా**

**ప్రదక్షిణా కర్తవ్యా క్షేత్ర స్యాపాప కాంక్షిభిః**

**మాఘాది చతురోమాసాః ప్రోక్తా యాత్రా విధౌ నృణామ్ ॥**

ఓ పార్వతి! ఆశ్వయుజ, కార్తీక, మార్గశీర్ష, మాఘ, ఫాల్గుణ, చైత్ర, వైశాఖ మాసములందు పంచక్రోశ యాత్రను చేయుట మంచిది. (బ్ర. వై. పు., కా.ర.)

**శ్లో॥ యథా కథంచిత్ దేవేశి! పంచక్రోశ ప్రదక్షిణమ్**

**కుర్యాదేవ న మాసాది చింతయేద్ధర్మ కోవిదః**

**స ఏవ శుభదః కాలో యస్మిన్ శ్రద్ధోదయో భవేత్ ॥**

శ్రద్ధ ముఖ్యము. శ్రద్ధావంతులు నెలలతో నిమిత్తము లేకుండ ఎప్పుడైననూ పంచక్రోశ యాత్ర చేయవచ్చును. (బ్ర.వై.పు., కా.ర.)

గమనిక : కాశీవాసులగు ఆంధ్రులు సామాన్యముగ కార్తీక, ఫాల్గుణ మాసములందు పంచక్రోశ యాత్రను చేయుచున్నారు. అనగా దక్షిణాయణమునందొకసారి, ఉత్తరాయణమునందొకసారి చేయుచున్నారు.

## క్షేత్ర సన్యాసుల కర్తవ్యము

**శ్లో॥ విధిస్తు పూర్వమేవోక్తో నియమాదియుత స్తవ**
**ప్రదక్షిణాత్త్రయం తేషాం అవధారయ సువ్రతే ॥** (కా.ర.)

ఓ పార్వతీ! క్షేత్రమునందుండు సన్యాసులు అందరివలె విధి నియమములను పాటించుచు కాశీ ప్రదక్షిణను చేయవలెను. వారు మూడు పర్యాయములు ప్రదక్షిణను అవశ్యమాచరింపవలెను. అంతకంటె అధికముగ చేసినచో చాల మంచిది. మూడు సార్లకంటె తక్కువ కాకుండ శ్రద్ధ వహింపవలెను.

## పంచక్రోశ యాత్ర యందు వాహననియమములు

**శ్లో॥ పంచక్రోశ్యాశ్చ సీమానం ప్రాప్య దేవో జనార్దనః**
**వైనతేయా దవరుహ్య కరే ధృత్వా ధ్రువం తతః ॥** (కా. ఖం.)

విష్ణు భగవానుడు ధృవునితో కూడి గరుడ వాహనుడై కాశీ యాత్రకు వచ్చినప్పుడు, కాశీ సీమకు బయట గరుదుని నుండి దిగినాడు. ధ్రువుని చేతితో పట్టుకొని పాదచారియై కాశీ ప్రవేశము చేసెను.

కావున కాశీయందు వాహనారూఢులై యాత్రలు చేయరాదు.

**శ్లో॥ బలీవర్దం సమారూఢాః శ్రుణు తస్యాపి యత్ఫలమ్**
**నరకే వసతే ఘోరే సమాః కల్పశతాయుతమ్ ॥**

ఎడ్లబండిపై యాత్రలు గావించువారు పదివేల వందల కల్పములు ఘోర నరకమునందు పడుదురు.

**శ్లో॥ సలిలంచ న గృహ్ణంతి పితరస్తస్య దేహినః**

**ఐశ్వర్య లోభ మోహాద్వా గచ్ఛేద్యానేన హియో నరః ॥**

ఐశ్వర్య, లోభ, మోహముల వలన వాహనముల నధిష్ఠించి యాత్రలు చేయువారి పితరులు వారి చేతులతో వదలు జలమును కూడ స్వీకరించరు.

**శ్లో॥ నిష్ఫలం తస్య తత్తీర్థం తస్మాద్యానం వివర్జయేత్ ॥**

వారి పంచక్రోశ యాత్ర నిష్ఫలమగును. కావున వాహనారూఢులై యాత్రలు చేయుట తగదు. (కూ. పు.)

**శ్లో॥ నరయానం చాశ్వతరీ హయాది సహితో రథః**

**తీర్థయాత్రా హ్యశక్తానాం యాన దోష కరీ నహి ॥** (కూ. పు.)

అశక్తులు గుఱ్ఱపుబండిపై గాని, లేక పల్లకీపై(డోలీ) గాని యాత్ర చేయుట వలన దోషముండదు. శక్తి యున్నవారు పై విధముగా చేయుట సముచితము కాదు.

**శ్లో॥ గోయానే గోవధః ప్రోక్తో హయ యానే తు నిష్ఫలమ్**

**నరయానే తదర్థస్స్యాత్ పద్భ్యాం తచ్చ చతుర్గుణః ॥** (కూ.పు.)

శక్తి యుండి ఎడ్ల బండిపై యాత్ర చేయుట వలన గోహత్యా పాపము కల్గును. గుఱ్ఱపు బండి యాత్ర నిష్ఫలము. పల్లకీలో (డోలీ) యాత్ర వలన అర్ధ ఫలము. పాదయాత్ర వలన నాలుగు రెట్లు ఫలము లభించును.

**శ్లో॥ పద్భ్యామ్ పాదుకా శూన్యా భ్యామ్ ॥** (వి.పు.)

పాదయాత్ర చేయువారు పాదరక్షలు (చెప్పులు) ధరింపరాదు.

**శ్లో॥ యానమర్థఫలం హన్తి తదర్థం ఛత్రపాదుకే**

**వాణిజ్యం త్రీస్తద్భాగాన్ సర్వం హన్తి ప్రతిగ్రహః ॥**

వాహనముపై యాత్ర వలన సగము ఫలము నశించును. గొడుగు, పాదరక్షలు ధరించి యాత్ర చేయుట వలన దాని కంటె సగము ఫలము

నశించును. యాత్రలో వాణిజ్యము వలన మూడుభాగములు, యాత్రలో ప్రతిగ్రహము వలన ఫలమంతయు నశించును.

**గమనిక** : పాదరక్షలు లేకుండ నడవలేని వారు పాదములకు వస్త్రములను కట్టుకొని యాత్ర చేయవచ్చును. నడచుటకు శక్తియుండియు మోటరు, ఆటోలు, ఆదిగా గల వాహనములనెక్కి, యాత్రలు చేయుట నిష్ఫలము. శరీరము కష్టపడుట వలననే పాపమునకు ప్రాయశ్చిత్తము. సమర్థులై యుండియు వాహనములపై యాత్రలు చేయుట వలన తీర్థ మర్యాదకు భంగము కల్గును. ఇతర యాత్రికులు మనలను అనుసరించుట వలన మనకా పాపము సంక్రమించును. మనకు నియమానుసారము యాత్రలు చేయుటకు శక్తిలేనప్పుడు మన గోత్ర నామములతో మనకు ప్రతినిధిగా మఱొకరిని పంపి పంచక్రోశయాత్రను చేయింప వచ్చును. స్వర్గవాసులైన మన పితరుల నిమిత్తముగా సైతము ప్రతినిధిద్వారా యాత్రలు చేయించవచ్చును. అయితే ఆ ప్రతినిధులు యాత్రా నియమములను పాటించవలెను.

పాదయాత్ర చేయలేని అసమర్థులు యథావిధిగ ఆజ్ఞామంత్ర, సంకల్పాదులు గావించి, అస్సీఘాటు దగ్గర ఆటో మున్నగు వాహనములపై నెక్కి యాత్రను ప్రారంభించవలెను. అనంతరము దుర్గా మందిరమునకు వెళ్లి దుర్గాదేవిని దర్శించవలెను. అక్కడినుండి మరల అస్సీఘాటునకు వచ్చి, పంచక్రోశీ మార్గములోని దేవతాగణములను యథావిధిగా దర్శించుచూ యవ వినాయకుని వరకు వచ్చి, యవ వినాయకుని యవలతో పూజించవలెను. ఆ పిమ్మట అక్కడనుండి గంగానదిలో పడవనెక్కి "విష్ణవేనమః" యని యవలు చల్లుకొనుచు, గంగా తీరమందలి దేవతా మూర్తులను స్మరించుచూ, అస్సీ ఘాటు వరకు రావలెను. అప్పుడు పంచక్రోశీ కాశీ ప్రదక్షిణయగును. పాదయాత్రను చేయలేని వారు మాత్రమే ఈ వాహన యాత్రను చేయవలెను.

## యాత్రయందు వాస విచారము

శివుడు పార్వతికి తెలిపిన విధి ఉత్తమమైనదిగా పురాణములందు పేర్కొనబడినది.

ఒకరోజు నుండి ఏడు రోజులవరకు పంచ క్రోశీ దర్శన యాత్ర చేయు విధానము కలదు.

1. ఒకరోజు పంచక్రోశీ దర్శన యాత్రను శివరాత్రినాడు అనేకులు చేయుచున్నారు. ఈ యాత్రయందు రామేశ్వరము విశ్రామస్థానము.
2. రెండు రాత్రుల పంచక్రోశయాత్రయందు భీమచండీ, రామేశ్వరములు విశ్రామ స్థానములు.
3. మూడు రాత్రుల యాత్రయందు భీమచండీ, రామేశ్వరము, కపిలధారలు విశ్రామ స్థానములు.
4. నాల్గు రాత్రుల యాత్రయందు కర్దమేశ్వర, భీమచండీ, రామేశ్వరము, కపిలధారలు విశ్రామ స్థానములు.
5. ఐదు రాత్రుల యాత్రయందు కర్దమేశ్వర, భీమచండీ, రామేశ్వరము, శివపురము, కపిలధారలు విశ్రామ స్థానములు. ఆంధ్రులు ఈ పంచదిన యాత్రను చేయుచున్నారు.
6. ఆరు రాత్రుల యాత్రయందు కర్దమేశ్వర, భీమచండీ, సోమనాధ (లంగోటియా హనుమాన్), రామేశ్వరము, శివపురము, కపిలధారలు విశ్రామ స్థలములు.
7. ఏడు రాత్రుల యాత్రయందు దుర్గాకుండ్, కర్దమేశ్వర, భీమచండీ, దేహలీ వినాయక, రామేశ్వరము, పాశపాణి వినాయక, కపిలధారలు

విశ్రామ స్థానములు.

**గమనిక** : వరుణా నదిని ఎట్టిపరిస్థితులందును దాటరాదు. రోజులు, వృద్ధులు, సుకుమారులగు బాలకులు వారికి అనుకూలమగు చోటులే విశ్రామ స్థానములు. క్షేత్ర సన్యాసులు సంకల్పించి పంచక్రోశీ దర్శనయాత్రను చేయరాదు. వారు నగర, వారాణసీ, మరియు వారాణసీ అంతర్గత యాత్రలన్నియు చేయవచ్చును.

## యాత్రా నియమములు

1. పాదరక్షలు ఉపయోగించకుండ పాదయాత్రతో పంచ క్రోశీ యాత్రను చేయుట సర్వోత్తమము.
2. మార్గమధ్యమందుగాని, మజిలీలయందుగాని మల, మూత్ర విసర్జన, తినుట, జలాదుల పానము మున్నగు పనులన్నియు పంచక్రోశ మార్గపు రోడ్డునకు ఎడమ వైపుననే చేసికొని, పాద ప్రక్షాళన ఆచమనములు చేయవలెను. మజిలీకి తరువాతి మజిలీకి మధ్య కూర్చుండరాదు. ఒక వేళ కూర్చున్నచో ఆ దోష పరిహారముగ కనీసము ఒక రూపాయిని ఆ కూర్చున్న ప్రదేశమునందుంచుట ఆచారముగ నున్నది.
3. యాత్రా ప్రారంభమునకు ముందురోజునందును, యాత్రాదినములలో మజిలీలందును హవిషాన్నమును గాని ఫలాదికములను గాని తినవలెను. ఉల్లి, పప్పులు, నూనె, ఉప్పు, కారము, దుష్టాహారము భుజింపరాదు. ఉప్పునకు బదులు సైంధవ లవణము, కారమునకు బదులు మిరియముల పొడి వాడుకొనవలెను.
4. పరాన్నమును భుజింపరాదు. ప్రతిగ్రహము నిషిద్ధము. ఇతరుల వస్తువులను తీసికొనరాదు. పరభార్యా సల్లాపములు చేయరాదు. బ్రహ్మ

చర్యమును పాటింపవలెను. దుష్ట సాంగత్యమును వీడి సత్సంగముతో కాలమును గడుపవలెను. నేలపై శయనించవలెను.

5. విశ్రాంతి సమయములందు పురాణ పఠన, భజన, స్తోత్ర పారాయణాదులతో సత్కాలక్షేపము చేయ వలెను.

6. యథాశక్తిగా దానముల నీయవలెను.

7. మజిలీలయందు అక్కడి తీర్థములందు స్నానమును చేసి, పితృతర్పణములు వీలున్నచో పిండప్రదానములు, అభిషేకాది అర్చనలు యధానుకూలముగ అవశ్యము ఆచరింపవలెను.

8. పంచక్రోశీ మార్గమందు రోడ్డునకు కుడివైపున దేవతా గణములుందురు. యాత్రికులు రోడ్డునకు ఎడమ వైపున నడచుచూ, రోడ్డును దాటి, కుడివైపున గల దేవతా గణములను దర్శించి, ఆర్ద్రాక్షతలు, గంగాజలము, బిల్వదళములు దక్షిణలు, నివేదనలు (పంచదార గుండ్లు మున్నగునవి) సమర్పించవలెను. దేవతా గణములను దర్శించిన పిమ్మట మరల ఎడమవైపున తాము విడిచిన ప్రదేశమును కలుపుకొనుచు యాత్రను కొనసాగించవలెను. యాత్రా మార్గమును కొంచెము కూడ విడువ రాదు. వ్యర్థ సంభాషణలు చేయరాదు.

**పంచక్రోశాత్మకాయ, మహాలింగాయ, జ్యోతిర్లింగ స్వరూపాయ, కాశీ విశ్వేశ్వరాయ, శ్రీ శివాయనమః**

అని పల్కుచు యాత్రను కొనసాగించవలెను. మజిలీలయందు పంచక్రోశీ రోడ్డునకు ఎడమవైపునందున్న ధర్మశాలలందు మాత్రమే బస చేయవలెను.

## యాత్రకు అవసరమగు వస్తువులు

గంగాజలము, మారేడు దళమలు, వక్కలు – 10, పూలు, ధవళాక్షతలు, నేయి, తెల్ల నువ్వులు (1/4 కిలో) (రామేశ్వరుని పూజకు), నల్ల నువ్వులు (5 మజిలీలందు తర్పణమునకు), పసుపు, కుంకుమ, పంచదార గుళ్లు, దుర్గాదేవికి, భీమచండీదేవికి రెవిక, కొబ్బరికాయ, దేహలీ వినాయకునకు తుండు గుడ్డ, అక్కడున్న 16 వినాయకులకు తెల్ల నువ్వుల లడ్లు 16, యవల పిండి 1 కిలో, దర్భలు, విస్తళ్లు (కపిల ధార దగ్గర పిండ ప్రదానము చేయువారికి మాత్రము) సుమారు రూపాయి చిల్లర నాణెములు 200, మోయనలు (స్వయంపాకములు) ఇచ్చు చోట్ల, ప్రధాన మందిరములందు దక్షిణలిచ్చు నిమిత్తము చిల్లర నోట్లు, వర్షము వచ్చినచో ఉపయోగించుటకు రెండు మైనపు కాగితములు, బ్యాటరీ లైటు, మైనపు వత్తులు, పంచదార, అటుకులు, గ్లూకోజ్ ప్యాకెట్, నిమ్మకాయలు వగైరా సొంత అవసరాలకు, చలికాలమునందు కంబళ్లు, ఉన్ని దుస్తులు, నేలపై శయనించుటకు చాప, యూప సరోవరము దగ్గర యధాశక్తిగా దానమొనర్చుటకు బంగారము, ధనము, యవలు (1/2 కిలో) (యవ వినాయకుని యొద్దనుండి సప్తావరణ వినాయకుని వరకు "శ్రీ విష్ణవే నమః" అని చెప్పుచూ చల్లుటకు), జ్ఞానవాపి దగ్గర 2, సప్తావరణ, యవ వినాయకుల దగ్గర 2, దేహలీ వినాకుని దగ్గర 1, అయిదు మజిలీలందు 5, మొత్తం 10 మోయనలు (బ్రాహ్మణ భోజనములకు బియ్యము, పెసరపప్పు, కూర వగైరా స్వయంపాకములు).

**సూచన** : ఈ వస్తువులను యాత్రకు బయలు దేరుటకు ముందుగా సిద్ధపరచు కొనవలెను.

## యాత్రావిధి విధానము

పంచక్రోశీ పరిక్రమ యాత్రను చేయువారు యాత్రకు పూర్వదినము నందు గంగా స్నానమును చేసి, నిత్యయాత్రను గాని, లేక విశ్వనాథ అంతర్గృహ యాత్రను గాని చేయవలెను. ఆ పిమ్మట ఢుంఢి గణపతిని దర్శించి, దక్షిణ వక్క ప్రసాదము సమర్పించి, ఈ క్రింది విధముగా ఆజ్ఞా శ్లోకమును పఠింపవలెను.

## ఆజ్ఞా శ్లోకము

**శ్లో॥ ఢుంఢిరాజ గణేశాన మహా విఘ్నౌఘనాశన ।**

**పంచక్రోశస్య యాత్రార్థం దేహ్యాజ్ఞాంకృపయా విభో ॥**

## 5 రాత్రుల పంచక్రోశీ యాత్ర

### 1 వ రోజు యాత్ర

యాత్రకు బయలుదేరు రోజునందు సూర్యోదయముకంటె ముందుగా ప్రాతఃకాలమునందు గంగా స్నానమును చేయవలెను. తరువాత విశ్వేశ్వరునకు మూడు సార్లు ప్రదక్షిణలు చేసి, సాష్టాంగ దండప్రణామములను చేయవలెను. యథా శక్తిగ పూజించవలెను. అనంతరము ముక్తి మండపమందున్న – అనగా విశ్వనాథుని సభయందలి – మోద, ప్రమోద, సుముఖ, దుర్ముఖ అను పేర్లు గల నల్గురు వినాయకులను జ్ఞానవాపి యొద్దగల గణనాథ వినాయకుని (మొత్తము అయిదుగురు వినాయకులు), దండ పాణిని (శ్రీ విశ్వేశ్వరునకు ఎదురుగానున్న మందిరమునందు), కాల భైరవుని (విశ్వేశ్వరుని మందిరపు దక్షిణ ద్వారమునకు ఎదురుగా) ఆ తరువాత అన్నపూర్ణా మాతను దర్శించి పూజించవలెను. పిమ్మట జ్ఞానవాపి మండపమందలి వ్యాసపీఠము వద్ద సంకల్పము చెప్పించుకొని, అచ్చటి బ్రాహ్మణునకు దక్షిణ, భోజనమునకు స్వయంపాకమును సమర్పించి క్రింది ప్రతిజ్ఞా మంత్రములను పఠింపవలెను.

**శ్లో ॥ పంచ క్రోశస్య యాత్రాం వై కరిష్యే విధి పూర్వకమ్**
**ప్రీత్యర్థం తవ దేవేశ సర్వాఘౌఘ ప్రశాంతయే ॥**

**శ్లో॥ కాశ్యాం ప్రజాత వాక్కాయ మనోజనితముక్తయే**
**జ్ఞాతాఽజ్ఞాత విముక్త్యర్థం పాతకేభ్యో హితాయచ ॥**

**శ్లో॥ పంచక్రోశాత్మకం లింగం జ్యోతీరూపం సనాతనమ్**
**భవానీ శంకరాభ్యాం చ లక్ష్మీశ్రీశ విరాజితమ్ ॥**

**శ్లో॥ ఢుంఢి రాజాది గణపైః షట్పంచాశద్భిరావృతమ్**

**ద్వాదశాదిత్య సహితం నృసింహైః కేశవైర్యుతమ్ ॥**

**శ్లో॥ కృష్ణ రామత్రయ యుతం కూర్మ మత్స్యాదిభిస్తథా**

**అవతారై రనేకైశ్చ యుతం విష్ణోః శివస్యచ ॥**

**శ్లో॥ గౌర్యాది శక్తిభిర్జుష్టం క్షేత్రం కుర్యా త్ప్రదక్షిణమ్**

**బద్ధ్వాంజలిం ప్రార్థయీత మహాదేవం మహేశ్వరమ్ ॥**

అని సంకల్పమును చెప్పించుకొనవలెను. పిమ్మట అక్కడి నుండి మౌనముగా మణికర్ణికకు చేరవలెను. మణికర్ణికా ఘాటులో స్నానమును గాని ప్రోక్షణగాని చేసికొని, మెట్లపైగల సిద్ధి వినాయకుని, ఆ పైన గల మణికర్ణికేశ్వరుని దర్శించి, పూజించి యాత్రను ప్రారంభించవలెను.

**పంచక్రోశాత్మకాయ, మహాలింగాయ, జ్యోతిర్లింగ స్వరూపాయ,**

**కాశీ విశ్వేశ్వరాయ, శ్రీ శివాయ నమః**

అను శ్లోకమును తరువాతి మజిలీ చేరువరకు మార్గములో చదువుచుండవలెను. మణికర్ణికనుండి అస్సీ ఘాట్ వరకు కాలినడకన గంగాతీరమందలి పంచక్రోశీమార్గ దేవతలను దర్శించుచూ వెళ్లవలెను. కాని ప్రస్తుతము పడవలో వెళ్ళుచూ, ఆయా దేవతలను స్మరించి ధవళాక్షతలను సమర్పించుచూ వెళ్లుట శిష్టాచారముగా నున్నది.

**మణికర్ణికా ఘాట్ నుండి అస్సీఘాట్ వరకు**

| | | |
|---|---|---|
| 1 | ఓం మణికర్ణికాయై నమః | గంగను పూజించవలెను |
| 2. | ఓం మణికర్ణికేశ్వరాయ నమః | మణికర్ణికా ఘాట్ |

| | | |
|---|---|---|
| 3. | ఓం సిద్ధి వినాయకాయ నమః | ” |
| 4. | ఓం గంగా కేశవాయ నమః | లలితా ఘాట్ |
| 5. | ఓం లలితా గౌరీ దేవ్యై నమః | ” |
| 6. | ఓం జరాసంధేశ్వరాయ నమః | త్రిపురభైరవీ ఘాట్ – ఆశా వినాయకుని మందిరమందు |
| 7. | ఓం సోమనాధేశ్వరాయ నమః | మానమందిర్ ఘాట్ |
| 8. | ఓం అదాలభేశ్వరాయ నమః | ” |
| 9. | ఓం శూల టంకేశ్వరాయ నమః | దశాశ్వమేధ ఘాట్ |
| 10. | ఓం వారాహేశ్వరాయ నమః | ” |
| 11 | ఓం బందీ దైవ్యై నమః | ” |
| 12. | ఓం దశాశ్వమేధేశ్వరాయ నమః | దశాశ్వమేధ ఘాట్ – శీతలా దేవి మందిరమునందు |
| 13. | ఓం సర్వేశ్వరాయ నమః | పాండేయ్ ఘాట్ పైన |
| 14. | ఓం కేదారేశ్వరాయ నమః | కేదార్ ఘాట్ |
| 15 | ఓం హనుమదీశ్వరాయ నమః | హనుమాన్ ఘాట్ |
| 16. | ఓం అర్క వినాయకాయ నమః | తులసీ ఘాట్ పై |
| 17. | ఓం లోలార్క సూర్యాయ నమః | లోలార్క కుండ్, భదైనీ |
| 18. | ఓం అస్సీ సంగమేశ్వరాయ నమః | అస్సీ ఘాట్ |

అస్సీ ఘాట్‌లో పడవ దిగి స్నానమును గాని ప్రోక్షణమును గాని చేసికొని, నడచుకొంటూ దుర్గా దేవి మందిరమునకు వెళ్ల వలెను. అక్కడ

దుర్గావినాయకుని, దుర్గా కుండమును, దుర్గాదేవిని దర్శించి పూజించ వలెను. దుర్గాదేవికి రెవిక, నైవేద్యము (కొబ్బరికాయ) దక్షిణను సమర్పించి క్రింది పునర్దర్శన శ్లోకమును చెప్పుకొనవలెను.

| | | |
|---|---|---|
| 19. | ఓం దుర్గా వినాయకాయ నమః | దుర్గాకుండ్ |
| 20. | ఓం దుర్గా దేవ్యై నమః | ” |
| 21. | ఓం దుర్గా కుండాయ నమః | ” |

**శ్లో॥ జయ దుర్గే మహాదేవి! జయ కాశీనివాసిని!**

**క్షేత్ర విఘ్నహరే దేవి పునర్దర్శన మస్తుతే ॥**

మరల అక్కడినుండి అసీ ఘాట్‌నకు మరలి వచ్చి, పూర్వ యాత్రా మార్గమును కలుపు కొనుచూ, పంచక్రోశీ మార్గములో రోడ్డుకు ఎడమవైపున నడచుచూ యాత్రను కొనసాగించవలెను.

| | | |
|---|---|---|
| 22 | ఓం విష్వక్సేనేశ్వరాయ నమః | కరమైతాపూర్ గ్రామము (హిందూ విశ్వవిద్యాలయమునకు ముందు) |

మొదటి మజిలీ కర్దమేశ్వరుడు.

ధూళి దర్శనమును చేసికొని, వసతి ప్రదేశమునకు వెళ్లవలెను. అనంతరము కర్దమేశ్వర తీర్థములో స్నానమొనర్చి, పితరులనుద్దేశించి తిల తర్పణాదులను చేయవలెను. తరువాత అక్కడి దేవతా మూర్తులను దర్శించి పూజించవలెను. కర్దమేశ్వరునకు అభిషేకమును చేయవలెను.

| | | |
|---|---|---|
| 23. | ఓం ఆది కర్దమేశ్వర తీర్థాయ నమః | కందవా గ్రామము |
| 24 | ఓం సోమనాథేశ్వరాయ నమః | ” |
| 25. | ఓం విరూపాక్షగణాయ నమః | ” |
| 26. | ఓం నీలకంఠేశ్వరాయ నమః | ” |
| 27. | ఓం కర్దమేశ్వరాయ నమః | ” |
| 28. | ఓం కర్దమ కూపాయ నమః | ” |

ఇచ్చట కర్దమ కూపములో తన ముఖ ప్రతిబింబమును చూచుట సంప్రదాయము. మధ్యాహ్నమునందు హవిషాన్నమునుతిని, సాయం సమయమున స్తోత్రపారాయణలు, భజనలతో కాలక్షేపము చేయవలెను.

**2 వ రోజు యాత్ర**

ప్రాతః కాలమున స్నానాదులను ముగించుకొని, ఆ మజిలీయందలి దేవతలను దర్శించి, క్రింది పునర్దర్శన మంత్రమును చదివి

శ్లో॥ **కర్దమేశ మహాదేవ కాశీవాసి జనప్రియ**
**త్వత్పూజనాన్మహాదేవ పునర్దర్శన మస్తుతే ॥**
**పంచక్రోశాత్మకాయ, మహాలింగాయ, జ్యోతిర్లింగ స్వరూపాయ,**
**కాశీ విశ్వేశ్వరాయ, శ్రీ శివాయ నమః**

అని పల్కుచు 2 వ రోజు యాత్రను ఆరంభించవలెను.

రెండవ మజిలీ భీమచండికి వెళ్లు మార్గములో దేవతలు

| | | |
|---|---|---|
| 29. | ఓం నాగనాధేశ్వరాయ నమః | అమరా గ్రామము |
| 30. | ఓం చాముండా దేవ్యై నమః | ” |
| 31 | ఓం మోక్షేశ్వరాయ నమః | దేహనా గ్రామము |
| 32. | ఓం కరుణేశ్వరాయ నమః | ” |
| 33 | ఓం వీరభద్ర గణాయ నమః | ” |
| 34. | ఓం వికటాక్ష దుర్గా దేవ్యై నమః | ” |
| 35 | ఓం ఉన్మత్త భైరవాయ నమః | దేఉరా గ్రామము |
| 36. | ఓం నీలకంఠ గణాయ నమః | ” |
| 37. | ఓం కాలకూట గణాయ నమః | ” |
| 38. | ఓం విమలాదుర్గా దేవ్యై నమః | ” |
| 39. | ఓం మహా దేవేశ్వరాయ నమః | ” |
| 40. | ఓం నందికేశ్వరాయ నమః | ” |
| 41 | ఓం భృంగిరీటగణాయ నమః | ” |
| 42. | ఓం గణప్రియేశ్వరాయ నమః | ” |
| 43 | ఓం విరూపాక్ష గణాయ నమః | గౌరా గ్రామము |
| 44. | ఓం యక్షేశ్వరాయ నమః | చక్ మాతల్ దేఈ గ్రామము |
| 45. | ఓం విమలేశ్వరాయ నమః | ప్రయాగ్‌పుర గ్రామము |
| 46. | ఓం మోక్షదేశ్వరాయ నమః | ” |

| | | |
|---|---|---|
| 47. | ఓం జ్ఞానదేశ్వరాయ నమః | ” |
| 48. | ఓం అమృతేశ్వరాయ నమః | అసవారీ గ్రామము |
| 49. | ఓం గంధర్వ సాగర భీమచండీ తీర్థాయ నమః | భీమచండీ గ్రామము |
| 50. | ఓం నరకార్ణవతార శివాయ నమః | ” |
| 51. | ఓం గంధర్వేశ్వరాయ నమః | ” |
| 52 | ఓం భీమచండ వినాయకాయ నమః | ” |
| 53. | ఓం రవిరక్తాక్ష గంధర్వాయ నమః | ” |
| 54. | ఓం భీమచండీ దేవ్యై నమః | ” |

ఇక్కడ గంధర్వ సాగర తీర్థమందు స్నానమును చేసి, భీమచండీ దేవికి రవిక, పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, దక్షిణ సమర్పించి, అభిషేకము, పితృశ్రాద్ధ తర్పణాదులను చేసి, చండ వినాయక, రవిరక్తాక్ష గంధర్వ, నరకార్ణవ తారక శివులను పూజించవలెను. అనంతరము హవిషాన్న భోజనము, సత్సంగాదులు చేయవలెను.

**3 వ రోజు యాత్ర**

ప్రాతః కాలమునందు స్నానాదులను ముగించుకొని, భీమచండిని దర్శించి, క్రింది పునర్దర్శన శ్లోకమును పఠించి తృతీయ దిన యాత్రను ప్రారంభించవలెను.

**శ్లో॥ భీమ చండి! ప్రచండాని! మమ విఘ్నాని నాశయ !**

**నమస్తేస్తు గమిష్యామి పునర్దర్శనమస్తుతే ॥**

మూడవ మజిలీ రామేశ్వరము. భీమచండీ – రామేశ్వరము మధ్యగల దేవతా మూర్తులు

| | | |
|---|---|---|
| 55 | ఓం ఏకపాదశివగణాయ నమః | కచనార్ గ్రామము |
| 56. | ఓం మహాభీమగణాయ నమః | హరపుర గ్రామము |
| 57. | ఓం భైరవాయ నమః | హరశోత్ గ్రామము |
| 58 | ఓం భైరవీ దేవ్యై నమః | ” |
| 59. | ఓం భూతనాథేశ్వరాయ నమః | దీన్ దాస్ పుర గ్రామము |
| 60. | ఓం సింధు సరోవరాయ నమః | ” |
| 61. | ఓం సోమనాథేశ్వరాయ నమః | లంగోటియా హనుమాన్ జీ |
| 62. | ఓం కాలనాథేశ్వరాయ నమః | జన్సా గ్రామము |
| 63. | ఓం కపర్దీశ్వరాయ నమః | ” |
| 64 | ఓం కామేశ్వరాయ నమః | చౌఖండీ గ్రామము |
| 65. | ఓం గణేశ్వరాయ నమః | ” |
| 66 | ఓం వీరభద్ర శివగణాయ నమః | ” |
| 67. | ఓం చారుముఖ శివగణాయ నమః | ” |
| 68 | ఓం గణనాథేశ్వరాయ నమః | భటౌలీ |
| 69. | ఓం దేహలీ వినాయకాయ నమః | ” |

ఇక్కడ 16 వినాయకులు గలరు. ఈ షోడశ వినాయకులను పూజించి, తెల్లనువ్వు లడ్డులను నివేదించి, మంచినీళ్లు త్రాగి 15 నిముషములు విశ్రమించవలెను.

| | | |
|---|---|---|
| 70. | ఓం ఉద్దండ వినాయకాయ నమః | భూఇలీ గ్రామము |
| 71 | ఓం ఉత్కలేశ్వరాయ నమః | ” |
| 72. | ఓం రుద్రాణీ దేవ్యై నమః | రుద్రాణి తపోభూమి, హీరమపురము |

రుద్రాణి తపోభూమి యందు జపము సిద్ధి ప్రదము. యధాశక్తి జపమును చేయదగును.

| | | |
|---|---|---|
| 73. | ఓం రామేశ్వర తీర్థాయ నమః | రామేశ్వరము, వరణానదీ తీర్థము |
| 74 | ఓం సోమేశ్వరాయ నమః | ” |
| 75. | ఓం భరతేశ్వరాయ నమః | ” |
| 76. | ఓం లక్ష్మణేశ్వరాయ నమః | ” |
| 77 | ఓం శత్రుఘ్నేశ్వరాయ నమః | ” |
| 78. | ఓం ద్యావాభూమీశ్వరాయ నమః | ” |
| 79. | ఓం నహుషేశ్వరాయ నమః | ” |
| 80. | ఓం రామేశ్వరాయ నమః | ” |

మూడవ మజిలీయగు రామేశ్వరమందు వరుణానదిలో స్నానము, పితృ తర్పణ శ్రాద్ధాదులను యథానుకూలముగ చేయవలెను. అక్కడి భరతేశ్వరాదులను

దర్శించి పూజించవలెను. రామేశ్వరుని తెల్ల నువ్వులు, మారేడు దళములు, గంగా జలముతో అభిషేకించి, నివేదనలు సమర్పించి దక్షిణలిచ్చుకొనవలెను (రామేశ్వరునకు గంగా జలాభిషేకం విశేష ఫలప్రదము. సాయంత్రం సత్సంగాదులతో కాలక్షేపము).

**4 వ రోజు యాత్ర**

ప్రాతః కాలమునందు స్నానాదులను ముగించుకొని, రామేశ్వరుని దర్శించి, పూజించి, క్రింది పునర్దర్శన శ్లోకమును పఠించి యాత్రారంభము సేయవలెను.

**శ్లో॥ శ్రీ రామేశ్వర రామేణ పూజితస్త్వం సనాతన**
**ఆజ్ఞాం దేహి మహాదేవ పునర్దర్శన మస్తుతే ॥**

రామేశ్వరము – శివపురముల మధ్య గల దేవతా మూర్తులు

| | | |
|---|---|---|
| 81. | ఓం అసంఖ్యాత శివలింగేశ్వరాయ నమః | వరుణా తీరములో – రామేశ్వరము |
| 82. | ఓం దేవ సంధ్యేశ్వరాయ నమః | కరౌమా గ్రామము |
| 83 | ఓం ద్రౌపదీదేవ్యై నమః | శివపురము |
| 84. | ఓం ద్రౌపదీశ్వరాయ నమః | ” |
| 85. | ఓం యుధిష్ఠిరేశ్వరాయ నమః | ” |
| 86. | ఓం భీమేశ్వరాయ నమః | ” |
| 87. | ఓం అర్జునేశ్వరాయ నమః | ” |
| 88. | ఓం నకులేశ్వరాయ నమః | ” |

| | | |
|---|---|---|
| 89. | ఓం సహదేవేశ్వరాయ నమః | ” |
| 90 | ఓం కృష్ణేశ్వరాయ నమః | ” |
| 91. | ఓం పరీక్షితేశ్వరాయ నమః | ” |
| 92. | ఓం కున్తీశ్వరాయ నమః | ” |
| 93. | ఓం ద్రౌపదీ కూపాయ నమః | ” |

4 వ మజిలీ యగు శివపురిలో ద్రౌపదీ కూపమునందు స్నానమొనర్చి, పితృతర్పణాదులొనర్చి, ద్రౌపదీదేవిని, ద్రౌపదీశ్వరాదులను దర్శించి పూజించవలెను. సాయంత్రము సత్సంగాదులతో కాలమును గడుపవలెను.

**5 వ రోజు యాత్ర**

ప్రాతః కాలమునందు స్నానాదులను ముగించికొని శివపురిలోని దేవతామూర్తులను దర్శించి, క్రింది పునర్దర్శన శ్లోకమును పఠించి యాత్రను ప్రారంభించ వలెను.

**శ్లో॥ పాండవేశ మహాదేవ పాండునందన పూజిత**
**తవ పూజాం కరిష్యామి పునర్దర్శనమస్తుతే ॥**

5 వ మజిలీ కపిలధార

శివపురి – కపిలధార మధ్యగల దేవతా మూర్తులు

| | | |
|---|---|---|
| 94. | ఓం పాశపాణి వినాయకాయ నమః | కంటోన్మెంట్ ఏరియా – సదర్ బజార్ |

| | | |
|---|---|---|
| 95. | ఓం పృధ్వీశ్వరాయ నమః | ఖజురీ బజార్ |
| 96. | ఓం స్వర్గభూమి దేవ్యైనమః | సారంగతాలాబ్ |
| 97. | ఓం యూపసరోవర తీర్థాయ నమః | దీనదయాళ్‌పుర్ |
| 98. | (ఇక్కడ తీర్థ ప్రోక్షణ, సువర్ణదానాదులు) | |
| 99. | యూపసరోవరేశ్వరాయ నమః | దీనదయాళ్‌పుర్ |
| 100. | ఓం వృషభధ్వజ తీర్థాయ నమః | కపిల ధార |
| 101. | ఓం వృషభధ్వజేశ్వరాయ నమః | ” |

5వ మజిలీయగు కపిలధారయందు, కపిలధారా తీర్థమున స్నానము, పితృదేవతలనుద్దేశించి పిండ శ్రాద్ధ తర్పణాదులు అవశ్యము సేయవలెను. వృషభధ్వజేశ్వరునకు అభిషేకము చేయవలెను. ప్రాంగణమందలి దేవతామూర్తులను దర్శించి, కపిల తీర్థమునకు ప్రదక్షిణము సేయవలెను. అమావాస్యతో కూడిన సోమవారమునందు ఇక్కడ శ్రాద్ధము గయా శ్రాద్ధముకంటె అధిక ఫలప్రదము. పిమ్మట సాయంకాలమునందు సత్సంగాదులు. కపిల తీర్థమునకు గల (1) మధుస్రవా, (2) కృతకృత్యా, (3) క్షీరనీరధి, (4) వృషధ్వజతీర్థ, (5) పైతామహ తీర్థ, (6) గంగాధరతీర్థ, (7) పితృతీర్థ, (8) కపిల ధార, (9) సుధాఖని, (10) శివగయా అను నామములను ఉచ్చరించుట వలన పితృదేవతలు సంతృప్తిని పొందుదురు.

**6వ రోజు యాత్ర**

ప్రాతః కాలమునందు స్నానాదికములను నిర్వర్తించి, వృషభధ్వజుని దర్శించి, పూజించి క్రింది పునర్దర్శన శ్లోకమును పఠించి యాత్రను

కొనసాగించవలెను.

**శ్లో॥ వృషభధ్వజ దేవేశ పితౄణాం ముక్తిదాయక**

**ఆజ్ఞాం దేహి మహాదేవ! పునర్దర్శన మస్తుతే ॥**

| | | |
|---|---|---|
| 102. | ఓం జ్వాలా నృసింహాయ నమః | కోటవా గ్రామము |
| 103 | ఓం యవ వినాయకాయ నమః | గంగాతీరమునందు |

ఈ యవ వినాయకునకు 5 గుప్పిళ్లు యవలు సమర్పించి బ్రాహ్మణునకు మోయన (స్వయంపాకము), దక్షిణ ఈయవలెను.

***గమనిక*** : ఇక్కడినుండి పడవపై వెళ్లువారు ఓం శ్రీ విష్ణవే నమః అని పలుకుచూ కొద్ది కొద్దిగా యవలు చల్లుచూ వరుణా గంగా సంగమమువరకు వెళ్లవలెను. అక్కడ పడవను దిగి స్నానమును చేసి అక్కడి దేవతా మూర్తులను దర్శించి పూజించాలి.

| | | |
|---|---|---|
| 104. | ఓం వరుణా గంగా సంగమ తీర్థాయ నమః | ఆది కేశవ |
| 105. | ఓం గంగా వరుణా సంగమేశ్వరాయ నమః | ” |
| 106. | ఓం ఆదికేశవ విష్ణవే నమః | ” |
| 107. | ఓం జ్ఞానకేశవాయ నమః | ” |
| 108. | ఓం ఖర్వవినాయకాయ నమః | ” |

అనంతరము పడవనెక్కి గంగా తీరమందలి దేవతా మూర్తులను స్మరించుచూ ఓం శ్రీ విష్ణవే నమః యని యవలు చల్లుచు మణికర్ణిక వరకు వెళ్లవలెను.

| | | |
|---|---|---|
| 109. | ఓం ప్రహ్లాదేశ్వరాయ నమః | ప్రహ్లాద్ ఘాట్ |

| | | |
|---|---|---|
| 110 | ఓం త్రిలోచనేశ్వరాయ నమః | త్రిలోచన ఘాట్ |
| 111 | ఓం బిందుమాధవ విష్ణవే నమః | పంచగంగా ఘాట్ |
| 112. | ఓం గభస్తీస్వరాయ నమః | మంగళాగౌరీ మందిరం |
| 113 | ఓం మంగళాగౌరీ దేవ్యై నమః | ” |
| 114. | ఓం వశిష్ఠేశ్వరాయ నమః | సింధియా ఘాట్ |
| 115. | ఓం వామదేవేశ్వరాయ నమః | ” |
| 116. | ఓం పర్వతేశ్వరాయ నమః | ” |

మణికర్ణికా ఘాట్ లో పడవ దిగి క్రింది దేవతా మూర్తులను దర్శించాలి.

| | | |
|---|---|---|
| 117. | ఓం మహేశ్వరాయ నమః | మణికర్ణికా ఘాట్ |
| 118. | ఓం సిద్ధి వినాయకాయ నమ | ” |
| 119. | ఓం సప్తావరణ వినాయకాయ నమః | బ్రహ్మనాళ్ |

సప్తావరణ వినాయకునకు మిగిలిన యవలను సమర్పించవలెను. అచ్చట బ్రాహ్మణునకు మోయన (స్వయంపాకము), దక్షిణలిచ్చి మణికర్ణికా ఘాట్ లో స్నానమును చేయవలెను. అనంతరము విశ్వనాథుని మందిరమునకు రావలెను.

**గమనిక** : యవ వినాయకునినుండి నడచివచ్చు వారు వరణా నదిని దాటి, ఆది కేశవుని యొద్ద పాదోదక తీర్థమున స్నానమొనర్చి, అక్కడినుండి గంగా తీరమందలి చూడవలసిన దేవతా మూర్తులను దర్శించి పూజించుచూ మణికర్ణికా ఘాట్ వరకు రావలెను.

| | | |
|---|---|---|
| 120. | ఓం విష్ణవే నమః | అన్నపూర్ణా మందిరం |
| 121 | ఓం ఢుంఢి రాజాయనమః | ఢుంఢిరాజ గల్లీ – సావిత్రీ పాటక్ |
| 122. | ఓం దండపాణయే నమః | ఢుంఢిరాజ గల్లీ |
| 123 | ఓం సాక్షీ వినాయకాయ నమః | సాక్షి వినాయక |
| 124. | ఓం ద్రౌపదాదిత్యాయ నమః | అన్నపూర్ణ గల్లీ (అక్షయ వటము దగ్గర) |
| 125 | ఓం మోదాది పంచవినాయకేభ్యో నమః | విశ్వనాథ సభ (ముక్తి మండపము) |
| 126. | ఓం విశ్వనాథాయ నమః | విశ్వనాథ మందిరము |

విశ్వనాథునకు మరల మరల నమస్కరించి క్రింది విధముగా ప్రార్థించవలెను.

**శ్లో॥ జయ విశ్వేశ విశ్వాత్మన్ కాశీ నాథ జగద్గురో**

**త్వత్ప్రసాదాత్ మహాదేవ! కృతా క్షేత్ర ప్రదక్షిణా ॥**

**శ్లో॥ అనేక జన్మ పాపాని కృతాని మమ శంకర**

**గతాని పంచ క్రోశాత్మ లింగస్యాస్య ప్రదక్షిణాత్ ॥**

**శ్లో॥ త్వద్భక్తిం కాశివాసంచ రాహిత్యం పాప కర్మణామ్**

**సత్సంగ శ్రవణాద్యైశ్చ కాలో గచ్ఛతు నః సదా ॥**

**శ్లో॥ హర శంభో మహాదేవ సర్వజ్ఞ సుఖదాయక**

**ప్రాయశ్చిత్తం సునిర్వృత్తం పాపానాం త్వత్ప్రసాదతః॥**

**శ్లో॥ పునః పాపమతిర్మాస్తు ధర్మబుద్ధి స్సదాస్తుమే**

**పంచక్రోశస్య యాత్రేయం యథా శక్తి మయాకృతా ॥**

అనంతరము జ్ఞానవాపి సమీపమందు వ్యాసపీఠము దగ్గర కూర్చుండి పంచక్రోశ ప్రదక్షిణయందు దర్శించిన గణ దేవతలను స్మరించి, అక్షతలు సమర్పించి, అచ్చటి బ్రాహ్మణునిచే ఉత్తర సంకల్పమును చెప్పించుకొని, మోయన (స్వయంపాకము), దక్షిణలు సమర్పించవలెను.

ఆ పిమ్మట కాలభైరవుని దర్శించి తమ నివాసస్థలమున కేగవలెను. ఆరోజున గానీ, వీలైనంత త్వరలో గాని యథా శక్తి బ్రాహ్మణ భోజనాదులను ఏర్పాటు చేయవలెను.

ఈ యాత్ర కాశీ కృత పాపములకు ప్రాయశ్చిత్తము.

## నిత్యయాత్ర (కాశీ ఖండము 100 వ అధ్యాయము)

యాత్రికులు ప్రథమముగా మణికర్ణికయందు స్నానమును చేయవలెను. పిమ్మట దేవర్షి పితృతర్పణములను చేసి బ్రాహ్మణులను యాచకులను సంతృప్తి పరచవలెను.

| | | |
|---|---|---|
| 1. | ద్రౌపదాదిత్య | విశ్వనాథుని సందులో హనుమాన్ మందిర సమీపమందలి అక్షయవటము దగ్గర |
| 2. | ద్రౌపది | అక్కడే |
| 3. | విష్ణువు | విశ్వనాథుని మందిరపు ఆవరణలో |
| 4. | దండపాణి | ఢుంఢిరాజు వీధిలోని పంచక్రోశీదండపాణి |
| 5. | మహేశ్వరుడు | జ్ఞానవాపికి పశ్చిమ దక్షిణ కోణమందు రావి చెట్టు క్రింద |
| 6. | ఢుంఢి గణపతి | ప్రసిద్ధమగు అన్నపూర్ణా మందిర మార్గమున మొదట – సావిత్రీ ఫాటక్ |
| 7. | జ్ఞానవాపి | ప్రసిద్ధము – జ్ఞానవాపీజలమును త్రాగి ఆచమించవలెను |
| 8. | నందికేశ్వరుడు | జ్ఞానవాపికి తూర్పున పెద్దనంది (నందికేశ్వరుడు లుప్తము) |
| 9. | తారకేశ్వరుడు | జ్ఞానవాపికి తూర్పునగల పెద్ద నందికి |

| | | |
|---|---|---|
| | | తూర్పున గౌరీశంకరులకు క్రింద రావి చెట్టు క్రింద |
| 10. | మహాకాళేశ్వరుడు | జ్ఞానవాపి దగ్గర వ్యాసపీఠమున కెదురుగాగల రావిచెట్టు క్రింద |
| 11. | దండపాణి | ఢుండిరాజు వీధిలో |
| 12. | శ్రీకాశీవిశ్వేశ్వరుడు | ప్రసిద్ధము |

**శ్లో॥ దైనందినీ విధాతవ్యా మహాఫల మభీప్సుభిః**
**తతో వైశ్వేశ్వరీయాత్రా కార్యా సర్వార్థ సిద్ధిదా ॥**

మహాఫలమును కోరు కాశీ వాసులు సర్వార్ధములను సిద్ధింపజేయునట్టి యీ నిత్య యాత్రను అవశ్యము చేయవలెను.

## విశ్వనాథుని అంతర్గృహ ప్రదక్షిణ యాత్ర

**శ్లో॥ పూర్వతో మణికర్ణేశో బ్రహ్మేశో దక్షిణే స్థితః**
**పశ్చిమే చైవ గోకర్ణో భారభూతస్తథోత్తరే ॥**

తూర్పున మణికర్ణికేశ్వరుడు, దక్షిణమున బ్రహ్మేశ్వరుడు, పడమట గోకర్ణేశ్వరుడు, ఉత్తరమున భారభూతేశ్వరుడు అవధిగా గలది అంతర్గృహము.

కాశీ వాసులు ప్రతిరోజు అంతర్గృహయాత్రను చేయవలెను. ఆ విధముగా చేయలేని వారు ప్రతి సంవత్సరము పంచక్రోశీయాత్రకు ముందుగా అవశ్యము చేయవలెను.

ప్రాతఃకాల స్నానమాచరించి కాశీ విశ్వనాథ మందిరమునకు రావాలి. విశ్వనాథ, అన్నపూర్ణాదేవి, ఢుంఢి గణపతి, దండపాణి, మోద ప్రమోద దుర్ముఖ సుముఖ గణనాథ పంచవినాయకులను పూజించి విశ్వనాథుని దర్శించి, జ్ఞానవాపీ జలమును మార్జనచేసికొని వ్యాసపీఠము దగ్గర కూర్చుండి, తీర్థపురోహితునిచే అంతర్గృహయాత్రా సంకల్పమును చెప్పించికొని

**అంతర్గృహస్య యాత్రాం వై కరిష్యేఽఘౌఘశాంతయే**
**ప్రీత్యర్థం తవ దేవదేవేశ విశ్వనాథ కృపానిధే ॥**

అను మంత్రమును చదివి యాత్రను ప్రారంభించవలెను.

**హరహర మహాదేవ శంభో కాశీ విశ్వనాథ గంగే మాతా పార్వతీకే సంగే**

అని ఉచ్చరించుచూ యాత్రను చేయవలెను. యాత్రాంతమునందు కాశీ విశ్వనాథుని, అన్నపూర్ణామాతను దర్శించి, పూజించి, జ్ఞానవాపి దగ్గర ఉత్తర

సంకల్పముతో యాత్రను ముగించవలెను.

| | | |
|---|---|---|
| 1. | శ్రీ పంచవినాయకేభ్యో నమః | విశ్వనాథ సభ |
| 2. | శ్రీ విశ్వనాథాయ నమః | ప్రసిద్ధము |
| 3. | శ్రీ జ్ఞానవాపీ తీర్థాయ నమః | విశ్వనాథ మందిరము వెనుక |
| 4. | శ్రీ మణికర్ణికా తీర్థాయ నమః | మణికర్ణికా ఘాట్ |
| 5. | శ్రీ మణికర్ణికేశ్వరాయ నమః | సీ.కే. 8/12 అభయానంద మఠ్ గడ్ వాసీ టోలా |
| 6. | శ్రీ కమలేశ్వరాయ నమః | సీ.కే. 8/14 గడ్వాసీ టోలా |
| 7. | శ్రీ కంబలాశ్వతరాభ్యాం నమః | సీ.కె. 8/14 గోమఠ్కాకారామ్ గల్లీ |
| 8. | శ్రీ వాసుకీశ్వరాయ నమః | సీ.కె. 7/155 సింధియా ఘాట్ |
| 9. | శ్రీ పర్వతేశ్వరాయనమః | సీ.కే. 7/156 |
| 10. | శ్రీ గంగాకేశవాయ నమః | డీ. 1/66 లలితా ఘాట్ పై |
| 11. | శ్రీ లలితా దైవ్యై నమః | డీ. 1/67 లలితా ఘాట్ పై |
| 12. | శ్రీ జరాసంధేశ్వరాయ నమః | డీ. 5/100 త్రిపురభైరవ ఘాట్ పై |
| | ప్రాచీనము లుప్తము. ప్రస్తుతము ఆశా వినాయక మందిరము నందు | |
| 13. | శ్రీ సోమనాథేశ్వరాయ నమః | డీ. 16/34 మానమందిరఘాట్ |
| 14. | శ్రీ అదాలభేశ్వరాయ నమః | మానమందిర ఘాట్ |
| 15. | శ్రీ శూలటంకేశ్వరాయనమః | దశాశ్వమేధఘాట్ |
| 16. | శ్రీ వారాహేశ్వరాయ నమః | డీ. 17/111 ప్రయాగ ఘాట్ |
| 17. | శ్రీ బ్రహ్మేశ్వరాయ నమః | డీ. 33/67 ఖాలిస్పురా |

| | | |
|---|---|---|
| 18. | శ్రీ అగస్తీశ్వరాయ నమః | డీ. 36/11 అగస్త్యకుండ్ |
| 19. | శ్రీ కశ్యపేశ్వరాయ నమః | డీ. 35/12 జంగమవాడీ మఠ్ దగ్గర |
| 20. | శ్రీ హరికేశేశ్వరాయ నమః | డీ. 35/12 జంగమవాజడీ మఠ్‌కు ఎదురు సందులో ఖారీకూపం |
| 21. | శ్రీ వైద్యనాథేశ్వరాయ నమః | డీ. 50/20 కోదఈ చౌకీ, కాజీపురా |
| 22. | శ్రీ గోకర్ణేశ్వరాయ నమః | డీ. 50/20 కోదఈ చౌకీ |
| 23. | శ్రీ ధ్రువేశ్వరాయ నమః | డీ. 46/10 నఈసడక్ , సనాతన ధర్మ కాలేజి |
| 24. | శ్రీ హాటకేశ్వరాయ నమః | సీ.కే. 48/260 హాడ్‌హా సరాయ్ |
| 25. | శ్రీ అస్థిక్షేప తటాకేశ్వరాయ నమః | సీ.కే. 48/44 రాజా దర్వాజా |
| 26. | శ్రీ కీకసేశ్వరాయనమః | సీ.కే. 48/44 రాజా దర్వాజా |
| 27. | శ్రీ భారభూతేశ్వరాయ నమః | సీ.కే. 54/4 మచ్ఛరహట్టా ఫాటక్, రాజాదర్వాజా |
| 28. | శ్రీ చిత్రగుప్తేశ్వరాయ నమః | సీ.కే. 47/66 రేశమ్ కటరా |
| 29. | శ్రీ చిత్రఘంటాదుర్గా దేవ్యైనమః | సీ.కే. 33/34 చందు నాఊ గల్లీ, చౌక్‌కు వెనుక |
| 30. | శ్రీ పశుపతీశ్వరాయ నమః | సీ.కె. 13/66 పశుపతీశ్వర గల్లీ |
| 31. | శ్రీ పితామహేశ్వరాయ నమః | సీ.కే. 73/1 సిద్ధేశ్వరీ, శీతలా గల్లీ |
| 32. | శ్రీ కలశేశ్వరాయ నమః | సీ.కే. 7/10 సిద్ధేశ్వరీ |

| | | |
|---|---|---|
| 33. | శ్రీ చంద్రేశ్వరాయ నమః | సీ.కే. 7/124 సిద్ధేశ్వరీ |
| 34. | శ్రీ ఆత్మావీరేశ్వరాయ నమః | సీ.కే. 7/158 సింధియా ఘాట్ |
| 35. | శ్రీ విద్యేశ్వరాయ నమః | సీ.కె. 2/49 సిద్ధేశ్వరీ |
| 36. | శ్రీ అగ్నీశ్వరాయ నమః | సీ.కె. 2/1 పటనీ టోలా |
| 37. | శ్రీ నాగేశ్వరాయ నమః | సీ.కె. 1/21 పటనీ టోలా |
| 38. | శ్రీ హరిశ్చంద్రేశ్వరాయ నమః | సీ.కె. 7/166 సంకటాజీ ఘాట్ |
| 39. | శ్రీ చింతామణి వినాయకాయ నమః | సీ.కె. 7/161 వశిష్ఠేశ్వరుని ద్వారము దగ్గర |
| 40. | శ్రీ సేనా వినాయకాయ నమః | అక్కడే సంకటాజీ పరిక్రమ మార్గము పై |
| 41. | శ్రీ వశిష్ఠ వామదేవాభ్యాం నమః | సీ.కే. 7/161 సంకటాజీ మార్గంలో |
| 42. | శ్రీ కరుణేశ్వరాయ నమః | సీ.కె. 34/10 లాహిరీ టోలా – లలితా ఘాట్ మార్గములో |
| 43. | శ్రీ త్రిసంధ్యేశ్వరాయ నమః | సీ.కే. 34/10 లాహిరీ టోలా |
| 44. | శ్రీ విశాలాక్షీ గౌర్యై నమః | మీర్ ఘాట్ |
| 45. | శ్రీ ధర్మేశ్వరాయ నమః | డీ. 2/13 ధర్మకూప్, మీర్ ఘాట్ |
| 46. | శ్రీ విశ్వభుజా గౌరీ దేవ్యై నమః | డీ. 2/13 ధర్మకూప్, మీర్ ఘాట్ |
| 47. | శ్రీ ఆశా వినాయకాయ నమః | డీ. 3/79 మీర్ ఘాట్ |
| 48. | శ్రీ వృద్ధాదిత్యాయ నమః | డీ. 3/16 మీర్ ఘాట్ |
| 49. | శ్రీ చతుర్వక్త్రేశ్వరాయ నమః | డీ. 7/16 శకర్‌కంద్ గల్లీ |

| | | |
|---|---|---|
| 50. | శ్రీ బ్రాహ్మీశ్వరాయ నమః | డీ. 7/6, శకర్‌కంద్ గల్లీ |
| 51. | శ్రీ మనః ప్రకామేశ్వరాయ నమః | డీ. 10/50 సాక్షి వినాయకునకు ఎదురుగా |
| 52. | శ్రీ ఈశానేశ్వరాయ నమః | భాంస్ ఫాటక్ |
| 53. | శ్రీ చండీచండీశ్వరాయనమః | డీ. 8/26 కాళికా గల్లీ |
| 54. | శ్రీ భవానీ శంకరాభ్యాం నమః | అన్నపూర్ణ మందిరములోని రామమందిరములో జగన్నాథుని ప్రక్కన |
| 55. | శ్రీ ఢుంఢిరాజాయనమః | ప్రసిద్ధము సావిత్రీ పాటక్ |
| 56. | శ్రీ రాజరాజేశ్వరాయ నమః | సీ.కె. 35/33 ఢుంఢి రాజు గల్లీ |
| 57. | శ్రీ లాంగలీశ్వరాయ నమః | సీ.కే. 20/41 ఖోవా బజార్ |
| 58. | శ్రీ నకులీశ్వరాయ నమః | (1) అక్షయవటము దగ్గర<br>(2) ఢుంఢిరాజు తరువాత మేడపైన పంచముఖ వినాయకుని దగ్గర |
| 59. | శ్రీ పరాన్నేశ్వరాయ నమః | ఢుంఢిరాజు గల్లీ – దండపాణికి ఎదురుగా ఇంట్లో |
| 60. | శ్రీ పరద్రవ్యేశ్వరాయ నమః | ” |
| 61. | శ్రీ ప్రతిగ్రహేశ్వరాయ నమః | ” |
| 62. | శ్రీ నిష్కలంకేశ్వరాయ నమః | సీ.కే. 35/34, దండపాణికి ఎదురుగా ఇంట్లో |
| 63. | శ్రీ మార్కండేశ్వరాయ నమః | ఢుంఢిరాజు గల్లీ, దండపాణి ప్రక్కన |

| | | |
|---|---|---|
| 64. | శ్రీ అప్సరేశ్వరాయ నమః | జ్ఞానవాపి 4 వ గేటు నుండి వెళ్ళునప్పుడు రాధాకృష్ణ ధర్మశాలలో |
| 65. | శ్రీ గంగేశ్వరాయ నమః | మసీదుకు తూర్పున రావి చెట్టు క్రింద |
| 66. | శ్రీ జ్ఞాన వాప్యై నమః | జ్ఞానవాపి జలముతో స్నానముగాని మార్జనగాని చేసి కొని జ్ఞానవాపిని పూజించవలెను. |

అనంతరము నందికేశ్వరుని, తారకేశ్వరుని, మహాకాళేశ్వరుని, దండపాణిని, మహేశ్వరుని, మోక్షేశ్వరుని, వీరభద్రేశ్వరుని, అవిముక్తేశ్వరుని, పంచ వినాయకులను, కాశీ విశ్వనాథుని దర్శించి పూజించవలెను.

వ్యాసపీఠము దగ్గర కూర్చుండి ఆచార్యుని ద్వారా సంపూర్ణయాత్రా దేవతల నామములను చెప్పించుకొని అక్షతలు జలము విడువవలెను.

**శ్లో॥ అంతర్గృహస్య యాత్రేయం యథావద్యా మయా కృతా**

**న్యూనాతిరిక్తయా శంభుః ప్రీయతామనయా విభుః ॥**

అని శివుని ప్రార్థించి, శక్త్యనుసారముగా అచార్యునకు దక్షిణ భోజనముల నొసంగవలెను.

## కాశీవాసము చేయువారు పాటింపవలసిన నియమములు

**శ్లో॥ స్వ స్వ జాత్యనుసారేణ యోధర్మో యస్య కీర్తితః।**
**తత్తద్ధర్మపరైరేవ సేవ్యా వారాణసీ పురీ॥**
**అన్యైః సంసేవ్యమానా సా కీకటాన్నాతిరిచ్యతే । (ప.పు.)**

స్వజాతి, స్వవర్ణాశ్రమ ధర్మములను వేదశాస్త్రములందు నిర్దేశించిన విధముగ పాటించువారే కాశీని సేవించాలి. వారికి మాత్రమే కాశివాస ఫలము లభించును. అనగా కాశీవాసులు స్వధర్మరతులై ఉండాలి.

**శ్లో॥ క్వమాంసం క్వ శివే భక్తిః క్వమద్యం క్వ శివార్చనమ్।**
**మద్యమాంసరతానాం చ దూరే తిష్ఠతి శంకరః॥ (కా.ఖం.)**

మాంస భక్షణ మెక్కడ? శివభక్తి ఎక్కడ? మద్యపాన మెక్కడ? శివపూజ ఎక్కడ? శంకరుడు మద్యమాంస సేవనము చేయువారికి మిక్కిలి దూరముగా నుండును. మద్యమాంసరతులకు కాశీవాస ఫలము లభించదు. మద్యమాంసములను త్యజించి సాత్త్వికాహారమును సేవింపవలెను.

**శ్లో॥ అత్రోషిత్వాపీశ భక్తాన్విరుణద్ధి తు యః కుధీః ।**
**పుర్యై ద్రుహ్యతి వా మూఢః తస్యాన్యత్రాత్ర నో గతిః॥**

**శ్లో॥ కాలభైరవ భక్తానాం సదా కాశీవాసినామ్ ।**
**విఘ్నం యః కురుతే మూఢః స దుర్గతి మవాప్నుయాత్॥**

**శ్లో॥ విశ్వేశ్వరేఽపి యే భక్తాః నో భక్తాః కాలభైరవే ।**
**కాశ్యాం తే విఘ్నసంఘాతం లభన్తే తు పదే పదే॥ (కా.ఖం.)**

కాశీయందుంటూ శివభక్తులను విరోధించు దుర్బుద్ధులు, కాశీని నిందించు మూఢులు, కాశీయందు గాని, అన్యత్ర గాని సద్గతిని పొందరు. కావున కాశివాసులు శివభక్తులను, కాశీని నిందింపరాదు. కాశీవాసులగు కాలభైరవ భక్తులకు విఘ్నములను కల్గించు మూఢులు దుర్గతిని పొందుదురు. విశ్వేశ్వరునియందు భక్తికల్గి, కాలభైరవునియందు భక్తిలేనివారికి సదా బహు విఘ్నములు కల్గుచుండును. కాశీవాసులు విశ్వేశ్వరునియందు వలె కాలభైరవునియందు భక్తి కలిగి యుండాలి.

**శ్లో॥ శివనిందారతో మూఢః శివశాస్త్ర నిందకః।**
**తస్య నో నిష్కృతి ర్దృష్టా క్వాపి శాస్త్రేపి కేనచిత్ ॥**

**శ్లో॥ శివనిందారతా యే చ శివభక్తజనేష్వపి।**
**తే యాన్తి నరకే ఘోరే యావచ్చంద్ర దివాకరౌ ॥ (కా.ఖం.)**

శివనిందకులు, శివభక్త నిందకులు, శివశాస్త్ర నిందకులు తరించు మార్గము ఏ శాస్త్రమునందును చెప్పబడలేదు. వారు ఘోరనరకములందు చంద్ర సూర్యులుండువరకు నుందురు. శివనింద, శివభక్త నింద, శివశాస్త్ర నింద కాశీవాసులు చేయరాదు.

**శ్లో॥ విష్ణు రుద్రాంతరం చైవ శ్రీగౌర్యో రంతరం తథా ।**
**గంగా గౌర్యంతరం చైవ యో బ్రూతే మూఢధీ యస్తు సః ॥ (కా.ఖం.)**

విష్ణు రుద్రులు, లక్ష్మీ పార్వతులు, గంగా పార్వతులందు భేదభావమును కలవారు మూఢులు. జ్ఞానభూమియగు కాశీయందు భేదభావమును విడిచి సర్వసమభావముతో నుండవలెను.

# కాశీ ఖండము - 96 వ అధ్యాయము

వ్యాస మహర్షి ప్రతి దినము మణికర్ణికయందు స్నానముచేయుచు ముక్తిమండపమునందు కూర్చుండి తన శిష్యులకు కాశీయందు ఉండవలసిన విధానమును గూర్చి క్రింది విధముగ వివరించుచుండెను.

కాశియందు చేసిన శుభాశుభ కర్మలు ప్రలయమునందు కూడ నశింపవు. కావున కాశియందు మంచి పనులను మాత్రమే చేయాలి. క్షేత్రసిద్ధిని కోరువారు జీవించినంతకాలము మణికర్ణికయందు నిత్యము స్నానమును చేయాలి. విశ్వేశ్వరుని పత్రపుష్ప ఫలజలములతో పూజించాలి. తమ వర్ణాశ్రమ ధర్మములను విడువరాదు. ప్రతి దినము క్షేత్రమహిమను వినవలెను. యథాశక్తి రహస్యముగ దానములను చేయవలెను. విఘ్నములు తొలగుటకు అన్నదానములను చేయవలెను. పరోపకారపరులై ఉండవలెను. పర్వదినములందు స్నానదానాదులను విశేషముగా చేయవలెను. యాత్రలు అధికముగా చేయుచు క్షేత్ర దేవతలను అర్చించవలెను. పరద్రవ్య, పరదార, పరోపకారాపేక్షలను త్యజింపవలెను. ఇతరుల రహస్యములను ఎవ్వరికి చెప్పకూడదు. పరాపవాదములను వెల్లడింపరాదు. అసూయ, అసత్య భాషణము పనికిరావు. కాశీ యందలి ప్రాణుల రక్షించు నిమిత్తం మాత్రము అబద్ధమాడవచ్చును. కాశియందు ఒక్క ప్రాణిని రక్షించుటవలన త్రైలోక్య రక్షణ ఫలము లభించును. క్షేత్ర సన్యాసమును స్వీకరించి (క్షేత్ర సన్యాసము = పంచక్రోశ పరిమాణము గల కాశిని విడువకుండ నియమమును పూని కాశీయందు నివసించుట). కాశీయందుండు వారు రుద్రులు, జీవన్ముక్తులు. వారిని పూజించి, నమస్కరించి, సంతుష్టులను చేయుటవలన విశ్వేశ్వరానుగ్రహ పాత్రులగుదురు. పంచకర్మేంద్రియములను, పంచ జ్ఞానేంద్రియములను, మనస్సును అదుపులో ఉంచుకొనవలెను. కాశీ వాసులు మరణమును గాని మోక్షమును గాని కోరుకొనరాదు. శరీరమును శుష్కింపజేయరాదు. వ్రతములు,

స్నానాదులనాచరించుటకు శరీర సౌష్టవమును కోరుకొనవలెను. మహాఫలసిద్ధికి దీర్ఘాయువును కోరుకొనవలెను. మహాశ్రేయస్సుకొరకు ఆత్మరక్షణమును చేసికొనవలెను. ఆత్మత్యాగోపాయమును మనస్సునందు కూడ చింతింపరాదు.

**శ్లో॥ కాశ్యాం నిత్యం ప్రవస్తవ్యం సేవ్యోత్తరవహా సదా।**
**ఆపద్యపి చ ఘోరాయాం కాశీ త్యాజ్యా న కుత్రచిత్॥**
**యతః సర్వాపదాం హర్తా త్రాతా విశ్వపతిః ప్రభుః।**

కాశీ యందు నిత్యము నివసించాలి. ఉత్తరవాహినీ గంగను నిత్యము సేవించాలి. ఎంతటి ఆపదలు సంభవించినా కాశీని త్యజించరాదు. సర్వాపదలను హరించి రక్షించు ప్రభువగు విశ్వనాథుడుండగా కాశీని విడిచి మరొక చోటికి ఎందుకు వెళ్లాలి?

**శ్లో॥ అవంధ్యం దివసం కుర్యాత్ స్నానదాన జపాదిభిః।**
**యతః కాశ్యాం కృతం కర్మ మహత్వాయ కల్పతే ॥**

కాశీయందు చేయు కర్మలు గొప్ప ఫలమునొసగును. కావున ప్రతిదినమును వ్యర్థముచేయక స్నానదాన జప, యాత్రాదులతో సఫలము చేసికొనవలెను.

ఇంద్రియ వికారములవలన కాశీవాస ఫలము సిద్ధింపదు. తన్నివారణకు కృచ్ఛ్రచాంద్రాయణాది వ్రతముల నాచరింపవలెను.

## కాశీవాసుల కర్తవ్యములు

కాశీయందు ప్రయత్నపూర్వకముగా స్నానము, దానము, తపము, జపము,

వ్రతము, పురాణ శ్రవణము, ధర్మశాస్త్రోక్త మార్గసేవనము, ప్రతిక్షణము విశ్వేశ్వర ధ్యానము, త్రికాలములందు శివార్చన, శివలింగ ప్రతిష్ఠ, సజ్జనులతో సంభాషణము, మాటిమాటికి శివ! శివ! యని పల్కుట, అతిథి పూజనము, కాశీవాసులతో స్నేహము, ఆస్తిక్యబుద్ధి, వినయము, మానావమానములందు సమబుద్ధి, కోరికలు లేకుండుట, గర్వరాహిత్యము, వైరాగ్యము, అహింస, అప్రతిగ్రహ స్వభావము, దయ, నిరాడంబరము, మాత్సర్యత్యాగము, అయాచితముగ ప్రాప్తమగు ధనముతో తృప్తి, లోభమును వీడుట, సోమరితనము లేకుండుట, కఠిన స్వభావమును వీడుట, దైన్యము లేకుండుట, మున్నగు మంచి అలవాట్లు గల్గి కాశీలో వసించాలి. ఈ విధముగ నిత్యము వ్యాసమహర్షి కాశీ వాసమును గూర్చి తన శిష్యులకు బోధించెను

వ్యాసమహర్షి వృద్ధ దంపతుల రూపములో నున్న భవానీ విశ్వనాథులతో కాశీవాసమును గూర్చి ఈ క్రిందివిధముగా పల్కెను.

**శ్లో॥ అనుద్వేగకరం వాక్యం, పరోత్కర్షసహిష్ణుతా।**

**విచార్యకారితా నిత్యం స్వధిష్ణ్యోదయ చింతనమ్॥ (కా.ఖం.)**

ఇతరులకు కష్టము కల్గునట్లుగా పరుషముగా మాట్లాడకుండుట, ఇతరుల ఉన్నతిని సహించుట, ప్రతికార్యమును ఆలోచించి చేయుట, తనబుద్ధితో తన ఉన్నతిని చింతించుట అనునవి కాశీవాసుల సాధారణ ధర్మములు.

## కాశీయందు గర్భవాసము

ఎన్నో జన్మల పుణ్యము, విశ్వనాథుని అనుగ్రహము, బ్రాహ్మణాశీర్వచనము కాశీప్రాప్తికి కారణములు. కాశీకి వచ్చినవారు మరణ పర్యంతం కాశిని విడువక కాశియందుండుట పరమ శ్రేయోదాయకము. వారికి పునః మాతృ గర్భవాసము

ఉండదు. ఇది సిద్ధాంతము.


ప్రతి జీవి మాతృగర్భమునందు 9 నెలల 9 రోజులు ఉండును. పంచక్రోశాత్మక కాశి విశ్వనాథుని అపర శరీరము. కాశీయందు ఉన్నవారు విశ్వనాథునిగర్భములో ఉన్నట్లే. ఈ గర్భవాసము చేసిన వారికి మున్ముందు మాతృగర్భ వాసము సంభవింపదు. అని శిష్టాచారముగా నున్నది. మాతా పితృగర్భములందు జీవుడు 1 సంవత్సరం ఉండును కావున సంవత్సరకాలము కాశీవాసము చేసినచో పునః మాతృగర్భవాసముండదని మరికొందరి అభిప్రాయము.

## గర్భవాసమందు పాటించవలసిననియమములు


గర్భవాసమును ప్రారంభించుటకు ముందు మణికర్ణికయందు సంకల్పపూర్వకముగా స్నానమును చేసి, దేవర్షి పితృతర్పణములు గావించి, తీర్థపురోహితులను సంతృప్తిపరచి 9 నెలల 9 రోజులు లేక 1 సంవత్సర కాలము కాశీయందు యథాశక్తిగా నియమములను పాటించుచు గర్భవాసమును చేయుదును అని సంకల్పించవలెను. అనంతరము ఢుంఢి గణపతి, విశ్వనాథుడు, విశాలాక్షి, అన్నపూర్ణ, దండపాణి, కాలభైరవ, బిందుమాధవాదులను దర్శించి, పూజించి, నమస్కరించి, యథాశక్తిగా గర్భవాసము చేయుదును, జయప్రదం చేయండి అని గర్భవాసమును ప్రారంభించవలెను.

**గమనిక** : "యథాశక్తిగా" అని సంకల్పించనిచో ఏమాత్రము నియమోల్లంఘనము జరిగినా కాలభైరవుడు క్షమింపడు. సంపూర్ణ ఫలప్రాప్తిని అభిలషించువారు నియమములను అవశ్యము పాటింపవలెను.

1. ఇంతవరకు తెలిపిన కాశీవాసుల నియమములను గర్భవాసము చేయువారు కూడ పాటించవలెను.
2. ప్రతిగ్రహము, పరభోజనము, పరద్రవ్యము నిషిద్ధములు.
3. పంచక్రోశ పరిమాణముగల కాశీ హద్దులు దాటి బయటికి వెళ్లరాదు.
4. పంచక్రోశాత్మక కాశీపరిధిలోపలగల యాత్రలన్నియు చేయవచ్చును.
5. పంచక్రోశ కాశీ ప్రదక్షిణ యాత్ర చేయరాదని అధికుల భావన.
6. స్వయముగా వండుకొని తినవలెను.
7. సత్త్వగుణప్రధానముగా నుండవలెను.
8. స్వధర్మపరిపాలనము, సదాచారము ముఖ్యము.
9. గర్భవాసము ముగిసిన పిమ్మట పంచక్రోశప్రదక్షిణ యాత్ర చేయుట మంచిది.
10. నిత్యము గంగాస్నానము, విశ్వనాథ దర్శనము, సత్సాంగత్యము.
11. పర్వదినములందు విశేషయాత్రలు.



పంచక్రోశాత్మక కాశీ స్వరూపము. విశ్వనాథ అంతర్గృహ, అవిముక్త, వారణాసి మరియు కాశీ సరిహద్దులు. మూలం - Varanasi – city of light by Diana L. Eck.




శ్రీ కాశీ విశ్వనాథ మందిర పరిసరములు. మూలం - Varanasi – City of light by Diana L. Eck.




శ్రీ కాశీ విశ్వనాథ మందిరము చుట్టుపట్ల గల ఇతర మందిరములు.

మూలం - Varanasi – city of light by Diana L. Eck.